RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 112 పేజీలు: 08 సోమవారం06అక్టోబర్2025


# రాజీనామా ప్రచారం నమ్మవద్దు..

ప్రజా గొంతుక డెస్క్ నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం లేదని అన్నారు. నేనంటే గిట్టని వాళ్లు నాపై దుష్ప్రచారం చేస్తున్నారని రాజీనామా అనే ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దన్నారు. నేను రాజీనామా చేస్తున్నట్లు జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీ ఇచ్చారు. కాగా పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పీకర్ విచారణ చేస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే పదవికి దానం నాగేందర్ రాజీనామా చేయబోతున్నారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. రాజీనామా విషయంలో కాంగ్రెస్ పార్టీ, తన అనుచరులతో ఈ పాటికే దానం చర్చించారని, ఆదివారం సాయంత్రమే ఆయన రాజీనామా చేసే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో స్పందించిన దానం జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు.



## బస్సు ఛార్జీల పెంపు క్షమించరానిది

ప్రజా గొంతుక డెస్క్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో.. ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలి.



## ఓట్లడిగే హక్కు ఆపార్టీలకు లేదు



ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారుబీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు. ప్రజల్లో బీజేపీ పార్టీకి ఆదరణ ఉందన్నారు. ఎక్కడికి వెళ్లినా తమ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు.కాంగ్రెస్ మోసపూరిత విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరును కూడా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలంతా ఐకమత్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవాలన్నారు.


## రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తే గుణపాఠం నేర్పుతాం



ప్రజా గొంతుక డెస్క్ ఎన్నో పోరాటాలు, ఉద్యమాల తర్వాత 42 శాతం రిజర్వేషన్లు సాధించాం. 50 శాతం సీలింగ్ ఉందని రిజర్వేషన్లు గిట్టని కొందరు ప్రజల్లో దుష్ప్రచారం చేస్తున్నారు. బీసీ ప్రజలకు న్యాయమైన వాటా వస్తుందంటే కొందరు కోర్టుకు పోయి అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్నారు. అగ్రకులాలకు లేని 50 శాతం సీలింగ్, బీసీలకు ఎందుకు?. బీసీలు పోరాడి సాధించుకున్న రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తే తగిన గుణపాఠం నేర్పుతాం. అనవసరంగా రిజర్వేషన్లను వ్యతిరేకించి గ్రామాల్లో శాంతియుత వాతావరణం చెడగొట్టొద్దు. అగ్రకులాల జనాభా 6 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. బీసీలకు ఇంకా అన్యాయం జరుగుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. దీనిని కూడా ఓర్వకపోతే సహించం." అని హెచ్చరించారు.

## భారత్ రికార్డు ప్రదర్శన

ప్రజా గొంతుక డెస్క్ సొంతగడ్డపై జరిగిన పోటీల్లో రికార్డు స్థాయిలో 22 పతకాలు సాధించారు. పోటీల చివరి రోజు ఆదివారం భారత్ మూడు రజతాలు, ఒక కాంస్యంతో 4 పతకాలు ఖాతాలో వేసుకుంది. దీంతో ఈ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో భారత పారా అథ్లెట్లు మొత్తం 22 పతకాల (6 స్వర్ణాలు, 9 రజతాలు, 7 కాంస్యాలు)తో పదో స్థానంలో నిలిచారు.



## బాకీ కార్డులు కాదు.. జూట కార్డులు

ప్రజా గొంతుక డెస్క్ బిఆర్ఎస్ పార్టీ సృష్టించినవి బాకీ కార్డులు కాదు జూట కార్డులు అని రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఫైర్ అయ్యారు.ప్రభుత్వంపై అసూయతో 22 నెలల్లోనే బాకీ కార్డులు సృష్టించేంతగా వారిని కాల్చేస్తున్నది అని పదేండ్ల పాలనలో ఇంటికో ఉద్యోగం చెబితే ఇచ్చారా..? దళిత ముఖ్యమంత్రి చెబితే చేసారా..? మూడు ఎకరాల భూమి చెబితే ఇచ్చారా..? డబుల్ బెడ్ రూమ్ ఇచ్చారా..? ఏదీ లేదు బి ఆర్ ఎస్ పాలనలో ప్రజలు అప్పుల కుప్పలో పడ్డారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం06అక్టోబర్202

# ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ

## ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైన బట్టిగూడెం,బత్తినపల్లి మరియు రామచంద్రాపురం గ్రామాలను భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు.సిఆర్పిఎఫ్ 14 బెటాలియన్ కంపెనీ కమాండర్ సెబాస్టియన్,చర్ల సీఐ రాజు వర్మ మరియుఇతరపోలీస్అధికారులు,సిబ్బందితో కలిసి ఈ మూడు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 120 కుటుంబాలనుసందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ మూడు గ్రామాల ప్రజలకు నెక్ట్ లే కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలుతీసుకోవాలనిఅన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూసహకరించవద్దనికోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనామావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠినచర్యలుతీసుకొనబడతాయనిఅన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్టే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# అంబేద్కర్ ఆలోచనలను అనుసరించాలి నల్ల శ్యామ్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు,డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి కారంగుల వసంత రావు, అల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జగిత్యాల జిల్లా అధ్యక్షులు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు,సమానత్వం,న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు బానిసలుగా మిగిలిపోయేవారని అన్నారు. ఈ రోజు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారందరికీ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కు ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కారంగుల వసంతరావు మాట్లాడుతూ అంబేద్కర్ భారత దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ అనుకూలం అని రాజ్యాంగంలో అవకాశం కల్పించారు.తద్వారా ప్రజా ప్రతినిధులు గా అన్ని వర్గాలవారు ఎన్నిక కావచ్చని అన్నారు. పీడిత వర్గాలు, అణగారిన వర్గాలు పాలకులుగా మారితే తమ వర్గాలకు న్యాయం చేస్తారని అన్నారు.దళితుల అభివృద్ధికి గత ప్రభుత్వం దళిత బందు ద్వారా కొన్ని కుటుంబలను ఆదుకుందని ప్రస్తుత ప్రభుత్వం మంజూరైనా యూనిట్లను రద్దు చేయడం చట్టం విరుద్ధం అన్నారు సబ్ ప్లాన్ నిధులు మల్లించడం రాజ్యాంగంను అపహాస్యం చేయడమే అని అన్నారు. బీసీలను వర్గీకరణ అమలు ద్వారా ఎలా ఐతే ఐక్యత లేకుండా చేసారో దళితుల మధ్య విభజన చేసి ఐక్యతను దెబ్బ తీసారని వ్యక్తం చేశారు. ఈ డబ్లిన్ రిజర్వేషన్స్ మాత్ర%శీ% ఇలాంటి వర్గీకరణ లేకుండా లాభం పొందుతున్నారని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో దళితులు జనరల్ స్థానాల్లో పోటీ చేయాలనీ పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం ఇట్టి కార్యక్రమం చేస్తున్న నల్ల శ్యామ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, కడమండ కమలాకర్, పులి గోవర్ధన్, చంక్ మహేష్, బైట్ల ప్రకాష్,నల్ల సురేష్, బొల్లం రమేష్, కడమండ వెంకటి, పల్లె రవి, రాగం రమేష్, బొంకటి రవి, బోట్ల రత్నం, దాసరి లచ్చుయ్య, అనంతుల కాంతారావు, బొల్లం ప్రభాకర్, కయితీ శ్రీనివాస్, మద్దెల గోవర్ధన్, మద్దెల భాస్కర్ అంబేద్కర్ వాదులు పాల్గొన్నరు





# ఛత్రపతి శివాజీ ఆశయ సాధన ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని శివాజీ కమిటీ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం పెగడపల్లి గ్రామంలోని పెద్దలు, యువకులు కమిటీని ఎన్నుకున్నారు. విగ్రహ కమిటీ అధ్యక్షుడిగా ఉయ్యాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి గా ఉల్లెందుల రాజ శేఖర్, ఉపాధ్యక్షులు గా నేదరి సాయికృష్ణ, పాదం కార్తీక్, కళ్ళేపల్లి సుధాకర్, మాదారపు కార్తీక్ రావు, కోశాధికారిగా గంగ సాగర్, సహాయ కార్యదర్శి గా బండారి అఖిల్, కన్నం పవన్, దాసరి సాయి కృష్ణ, నరేష్. ప్రచార కార్యదర్శులు భోగ లతీష్, సంధవేనీ నవీన్, బైరా కమలాకర్, సిరవేణి విక్రమ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు...



# స్థానిక ఎన్నికలపై ఈసీ గైడ్‌లైన్స్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. తెలంగాణ జడ్పీటీసీ అభ్యర్థి ఖర్చు లిమిట్ రూ.2.50 లక్షలు,ఎంపీటీసీకి రూ.1.50 లక్షలు.సర్పంచ్‌కు జనాభాను బట్టి రూ.2.50 లక్షలు,రూ.1.50 లక్షలు.స్థానిక ఎన్నికల ప్రక్రియ స్పీడప్?అయింది.సర్పంచ్,వార్డు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్,వ్యయ పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయవచ్చు. నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండినోళ్లు అర్హులు. పోటీ చేసే గ్రామం, స్థానిక నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండాలి. గ్రామ సేవకులు, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎయిడెడ్ సంస్థలు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు పోటీకి అనర్హులు. మతసంబంధమైన సంస్థల చైర్మన్లు, సభ్యులకు అవకాశం లేదు. సింగరేణి, ఆర్టీసీలో మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్ లేదా సెక్రటరీ హోదాలో పనిచేసే వారు కాకుండా ఇతర ఉద్యోగులు పోటీ చేయడానికి అర్హులు. క్రిమినల్ కోర్టులో కొన్ని నేరాలకు శిక్ష పడిన వ్యక్తి.. శిక్ష విధించిన తేదీ నుంచి ఐదు సంవత్సరాల వరకు ఎన్నికకు అనర్హుడవుతాడు. పౌరహక్కుల పరిరక్షణ చట్టం–1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు పోటీకి అనర్హులు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా (గుత్తేదారులు) పోటీకి అర్హత ఉండదు.అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను ఎస్ఈసీ నిర్ధారించింది. జడ్పీటీసీ అభ్యర్థి రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి రూ.1.5 లక్షల వరకు ఖర్చు చేయవచ్చు. ఇక 5 వేల కంటే జనాభా ఎక్కువున్న పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి రూ.2.5 లక్షలు, 5 వేల కంటే తక్కువుంటే రూ.1.5 లక్షల వరకు ఖర్చు చేయవచ్చు. అలాగే 5 వేల కంటే జనాభా ఎక్కువున్న పంచాయతీలో వార్డు సభ్యుడు రూ.50 వేలు, 5 వేల కంటే తక్కువుంటే రూ.30 వేల వరకు ఖర్చు చేయవచ్చు. అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాల కోసం తప్పనిసరిగా బ్యాంక్ ఖాతా వివరాలను అందించాలి. ఖర్చుల నివేదికను సమర్పించాలి. అంతేకాకుండా, అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు తమ అర్హతలు, అనర్హతలు, క్రిమినల్ చరిత్ర, ఆస్తులు, అప్పులు విద్యా వివరాలపై సెల్ఫ్ డిక్లరేషన్ అఫిడవిట్ తప్పనిసరిగా దాఖలు చేయాలి. ఇందులో ఏదీ లేకపోయినా నామినేషన్ తిరస్కరిస్తారు. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ కేటగిరీని బట్టి బ్యాంకు డిపాజిట్ చేయాలి. జడ్పీటీసీ పదవికి పోటీచేసే అభ్యర్థి (జనరల్?) రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు రూ. 2,500 డిపాజిట్?చేయాలి. ఎంపీటీసీగా చేసేవారు రూ.2,500 (జనరల్), ఎస్సీ,ఎస్టీ, బీసీ రూ.1,250, సర్పంచ్?అభ్యర్థి రూ.2 వేలు (జనరల్), ఎస్సీ, ఎస్టీ, బీసీ రూ.వెయ్యి, వార్డు సభ్యుడికి రూ.500 (జనరల్), ఎస్సీ, ఎస్టీ, బీసీ రూ.250. పోటీచేసే అభ్యర్థులు పంచాయతీల పన్ను బకాయిలు, కరెంట్? బిల్లులు కూడా క్లియర్? చేసి ఆ రసీదులు తీసుకోవాలి. అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికెట్స్ కూడా సిద్ధంగా ఉంచుకోవాలి.ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి మూడు రోజుల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగియనున్నది. ఇక ఉపసంహరణలు పూర్తయ్యాక పోటీలో ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి వారం రోజుల సమయమే కేటాయించారు. పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు ఎలాంటి ప్రచారం చేయడానికి అవకాశం లేదు. రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు వాడకూడదు. సమావేశాలు, ర్యాలీలు, ఇతర ప్రదేశాల్లో మీటింగ్ కు అనుమతి తప్పనిసరి. అభ్యర్థులు ఉపయోగించే వాహనాల వివరాలు ముందుగానే కలెక్టర్లు, ఎన్నికల అధికారికి తెలపాలి. ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపై ఆంక్షలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో అనైతిక కార్యకలాపాలకు పాల్పడకుండా అభ్యర్థులు, ఏజెంట్లు, కార్యకర్తలు వ్యవహరించాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల ప్రక్రియ ఆగే అవకాశం ఉంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం.. దొంగ ఓట్లను ప్రోత్సహించడం నేరం. అలాగే అభ్యర్థి డిపాజిట్ తిరిగి పొందాలంటే తనకు పోలైన మొత్తం ఓట్లలో కనీసం 1/6వ వంతు ఓట్లు సాధించాలి. లేదంటే డిపాజిట్ రాదు.రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీల జాబితా, వారికి కేటాయించిన గుర్తులతో పాటు ఎలాంటి కేటాయింపులు లేని 'లిస్ట్ ఆఫ్ ఫ్రీ సింబల్స్?' జాబితాను తెలంగాణ గెజిట్‌లో ఎస్ఈసీ ప్రచురిస్తుంది. తమ వద్ద రిజిస్టర్ అయ్యి ఎలాంటి గుర్తు కేటాయించని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లకు 'ఫ్రీ' గుర్తులను కేటాయించేందుకు ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేస్తుంది.




# అంగరంగ వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఖమ్మం నగర పాలక సంస్థ 14వ డివిజన్ కొత్తగూడెంలో కన్నుల పండుగగా దుర్గా మాత శోభాయాత్ర వైభవంగా జరిగింది. దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని శ్రీ దేవీ నవరాత్రుల ఉత్సవ కమిటి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ వేడుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భక్తి శ్రద్ధలతో నవరాత్రులు భక్తులతో పూజలందుకున్న దుర్గా మాత నేడు గంగవడికి శోభాయాత్రగా మహిళలు డిజె చప్పుళ్ళుతో పెద్ద సంఖ్యలో కొత్తగూడెం డివిజన్ ప్రజలు మహిళలు పాల్గొన్నారని తెలిపారు. అమ్మవారి శోభాయాత్ర కొత్తగూడెం 14వ డివిజన్ పురవీధుల్లో ఊరేగింపు కొనసాగింది. ప్రతి ఇంటి ముందు మహిళలు అమ్మవారికి హారతి ఇచ్చి కొబ్బరికాయలు కొట్టారని అమ్మవారి ఆశిష్సులు పొందారని అన్నారు. ఖమ్మం 14వ డివిజన్ కొత్తగూడెం సిపిఐ శాఖ కార్యాలయం ఎదుట దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ సంబరాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రాంత ప్రజలు గత అనేక సంవత్సరాల నుండి నిర్వహించుకుంటున్నారని ఈ కార్యక్రమాల్లో కొత్తగూడెం ప్రాంత మహిళలతో పాటు పురుషులతో కలిసి ఘనంగా దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ సంబరాలునిర్వహిస్తున్నామని అన్నారు. దుర్గా మాత శోభాయాత్రలో ముదిరాజ్ మహా సభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు,బుడిగ వెంకన్న, చాగంటి వెంకట నరసయ్య, మాకనబోయిన నాగేశ్వరరావు, పోతురాజు వెంకటేశ్వర్లు,చింతకాయల లక్ష్మీనారాయణ,గొడుగు రాము,పర్వత సైదులు,చింతకాయలహనుమంతరావు,పగడాల శ్రీను, బుడిగ ఉపేందర్,పగడాల శ్రీను,జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, అమరారపు నాగయ్య, భూమా రామ్మూర్తి, పగడాల వెంకటేశ్వర్ల, అమరారపు ఉపేందర్,తోట నవీన్, నాగటి నరేష్,లింగనబోయిన బాబు, దంతాల శ్రీకాంత్ లక్కా రేణుక, అమరారపు వెంకటమ్మ,చాగంటి వెంకట నరసమ్మ,దంతాల సుశీల,కటికల ఉపేంద్ర, మాకనబోయిన పార్వతి,నాగటి ఆదిలక్ష్మి,గొడుగు మధు,పోతురాజు చంటి, తోట ఉపేందర్,షేక్ అమీన్ బి, పగడాల నాగమణి, పావని, చింతకాయల పద్మ, కోలా ఎల్లయ్య, కాంపాటి హనుమంతరావు,పర్వత లక్ష్మి, భూమా సాయి,భూమా ఉపెందర్,పర్వత శంకర్,షేక్ ఖాసీంబీ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీదుర్గాదేవిశరన్న నవరాత్రి ఉత్సవాలో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు గాలి .సంపత్ యాదవ్

మేడ్చల్ రూరల్ జిల్లా ప్రజా గొంతుక ప్రతినిధి దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని 'శ్రీ"దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీ సాయి శ్రీనివాస్ నగర్ కాలనీ, ప్రగతి నగర్ కాలనీ అధ్యక్షులు గా'శ్రీ" అభిరామ్ 'గా"'శ్రీ' రాయిడు పెద్దలు "శ్రీ'ఉమాకర్" కృష్ణ కిషోర్ వివిధ కాలనీలవాసుల ఆహ్వానం మేరకు బిజెపి జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్ దమ్మాయిగూడ బిజెపి అధ్యక్షులు తోట నరేష్ పటేల్, బిలకంటి దర్మేందర్,దాసరి ఆనంద్ తదితర బిజెపి నాయకులు 'శ్రీ"దుర్గామాత నిమర్జన కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా బిజెపి నాయకులు గాలి సంపత్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ దుర్గా దేవి మాత ఆశీస్సులతో మీరు అనుకున్న రంగంలో తప్పకుండా విజయం సాధించాలని మీ జీవితం సుఖ సంతోషాలతో సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నాను అన్నారు.అనంతరం.కాలానివాసులు బిజెపి నాయకులను ఘనంగా శాలువాతో సత్కరించి దుర్గాదేవి మెమోంటోను అందజేయడం జరిగింది.



# శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యత్వం లభించిన చిలువేరు కాశీనాథ్‌కు

## పద్మశాలి యువజన సంఘం కృతజ్ఞతలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- నల్గొండ జిల్లా దేవరకొండకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, పద్మశాలి ముద్దుబిడ్డ చిలువేరు కాశీనాథ్‌ను శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడిగా నియమించినందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు నాగర్‌కర్నూల్ జిల్లా పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోట కిషోర్ మాట్లాడుతూ, "కష్టకాలంలో కూడా తెలుగుదేశం పార్టీకి కాశీనాథ్ అండగా నిలిచారు. పద్మశాలి సమాజానికి గౌరవాన్ని తీసుకువచ్చేలా దేశవ్యాప్తంగా నిత్యాన్నసత్రాల మార్గదర్శకుడిగా ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పదవి రావడం సంతోషకరంగా ఉంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, పులిజాల యాదగిరి, మ్యాకల సత్యనారాయణ, గుర్రం మల్లికార్జున్, గంజి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల అభ్యర్థుల ఖర్చు ఎలక్షన్ కమిషన్ నిబంధనలు మేరకు.ఉండాలి ఈసీ. వెల్లడి

**కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్. ప్రతినిధి. కరుణాకర్.**



స్థానిక ఎన్నికలపై ఈసీ గైడ్‌లైన్స్ తెలంగాణ జడ్పీటీసీ అభ్యర్థి ఖర్చు లిమిట్ రూ.2.50 లక్షలు,ఎంపీటీసీకి రూ.1.50 లక్షలు.సర్పంచ్‌కు జనాభాను బట్టి రూ.2.50 లక్షలు,రూ.1.50 లక్షలు.స్థానిక ఎన్నికల ప్రక్రియ స్పీడప్?అయింది.సర్పంచ్,వార్డు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్,వ్యయ పరిమితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం గైడ్‌లైన్స్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయవచ్చు. నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండినోళ్లు అర్హులు. పోటీ చేసే గ్రామం, స్థానిక నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగి ఉండాలి. గ్రామ సేవకులు, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎయిడెడ్ సంస్థలు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు పోటీకి అనర్హులు. మతసంబంధమైన సంస్థల చైర్మన్లు, సభ్యులకు అవకాశం లేదు. సింగరేణి, ఆర్టీసీలో మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్ లేదా సెక్రటరీ హోదాలో పనిచేసే వారు కాకుండా ఇతర ఉద్యోగులు పోటీ చేయడానికి అర్హులు. క్రిమినల్ కోర్టులో కొన్ని నేరాలకు శిక్ష పడిన వ్యక్తి.. శిక్ష విధించిన తేదీ నుంచి ఐదు సంవత్సరాల వరకు ఎన్నికకు అనర్హుడవుతాడు. పౌరహక్కుల పరిరక్షణ చట్టం-1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు పోటీకి అనర్హులు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా (గుత్తేదారులు) పోటీకి అర్హత ఉండదు.అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను ఎస్ఈసీ నిర్ధారించింది. జడ్పీటీసీ అభ్యర్థి రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి రూ.1.5 లక్షల వరకు ఖర్చు చేయవచ్చు. ఇక 5 వేల కంటే జనాభా ఎక్కువున్న పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి రూ.2.5 లక్షలు, 5 వేల కంటే తక్కువుంటే రూ.1.5 లక్షల వరకు ఖర్చు చేయవచ్చు. అలాగే 5 వేల కంటే జనాభా ఎక్కువున్న పంచాయతీలో వార్డు సభ్యుడు రూ.50 వేలు, 5 వేల కంటే తక్కువుంటే రూ.30 వేల వరకు ఖర్చు చేయవచ్చు. అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాల కోసం తప్పనిసరిగా బ్యాంక్ ఖాతా వివరాలను అందించాలి. ఖర్చుల నివేదికను సమర్పించాలి. అంతేకాకుండా, అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు తమ అర్హతలు, అనర్హతలు, క్రిమినల్ చరిత్ర, ఆస్తులు, అప్పులు విద్యా వివరాలపై సెల్ఫ్ డిక్లరేషన్ అఫిడవిట్ తప్పనిసరిగా దాఖలు చేయాలి. ఇందులో ఏదీ లేకపోయినా నామినేషన్ తిరస్కరిస్తారు. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ కేటగిరీని బట్టి బ్యాంకు డిపాజిట్ చేయాలి. జడ్పీటీసీ పదవికి పోటీచేసే అభ్యర్థి (జనరల్?) రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు రూ. 2,500 డిపాజిట్?చేయాలి. ఎంపీటీసీగా చేసేవారు రూ.2,500 (జనరల్), ఎస్సీ,ఎస్టీ, బీసీ రూ.1,250, సర్పంచ్?అభ్యర్థి రూ.2 వేలు (జనరల్), ఎస్సీ, ఎస్టీ, బీసీ రూ.వెయ్యి, వార్డు సభ్యుడికి రూ.500 (జనరల్), ఎస్సీ, ఎస్టీ, బీసీ రూ.250. పోటీచేసే అభ్యర్థులు పంచాయతీల పన్ను బకాయిలు, కరెంట్? బిల్లులు కూడా క్లియర్? చేసి ఆ రసీదులు తీసుకోవాలి. అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికెట్స్ కూడా సిద్ధంగా ఉంచుకోవాలి.ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన రోజు నుంచి మూడు రోజుల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగియనున్నది. ఇక ఉపసంహరణలు పూర్తయ్యాక పోటీలో ఉన్న ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి వారం రోజుల సమయమే కేటాయించారు. పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు ఎలాంటి ప్రచారం చేయడానికి అవకాశం లేదు. రాతపూర్వక అనుమతి లేకుండా లౌడ్ స్పీకర్లు వాడకూడదు. సమావేశాలు, ర్యాలీలు, ఇతర ప్రదేశాల్లో మీటింగ్ కు అనుమతి తప్పనిసరి. అభ్యర్థులు ఉపయోగించే వాహనాల వివరాలు ముందుగానే కలెక్టర్లు, ఎన్నికల అధికారికి తెలపాలి. ఎన్నికల ప్రచారానికి ఉపయోగించే కరపత్రాలు, పోస్టర్లు మొదలైన వాటి ముద్రణపై ఆంక్షలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో అనైతిక కార్యకలాపాలకు పాల్పడకుండా అభ్యర్థులు, ఏజెంట్లు, కార్యకర్తలు వ్యవహరించాలి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల ప్రక్రియ ఆగే అవకాశం ఉంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం.. దొంగ ఓట్లను ప్రోత్సహించడం నేరం. అలాగే అభ్యర్థి డిపాజిట్ తిరిగి పొందాలంటే తనకు పోలైన మొత్తం ఓట్లలో కనీసం 1/6వ వంతు ఓట్లు సాధించాలి. లేదంటే డిపాజిట్ రాదు.రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు, రిజిస్టర్డ్ పార్టీల జాబితా, వారికి కేటాయించిన గుర్తులతో పాటు ఎలాంటి కేటాయింపులు లేని 'లిస్ట్ ఆఫ్ ఫ్రీ సింబల్స్?' జాబితాను తెలంగాణ గెజిట్‌లో ఎస్ఈసీ ప్రచురిస్తుంది. తమ వద్ద రిజిస్టర్ అయ్యి ఎలాంటి గుర్తు కేటాయించని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లకు 'ఫ్రీ' గుర్తులను కేటాయించేందుకు ఎస్ఈసీ నోటిఫికేషన్ జారీ చేస్తుంది.



## అధిక వర్షాలతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని ముందస్తు చర్చలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి పట్టణంలో ఉదయం నుండి కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలో గతంలో ముంపునకు గురైన %+=% కాలనీలలో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్  మున్సిపల్ కమిషనర్ సిహెచ్ రాజేందర్రెడ్డి సానిటరీ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ, పోలీసు సిబ్బందితో కలిసి పర్యటించి ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షం వలన జి ఆర్ కాలనీ బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న నీటి ఉద్రితిని ప్రత్యక్షంగా  పరిశీలించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గతంలో భారీ వర్షాల వలన కలిగిన ఇబ్బందులను, నష్టాలను దృష్టిలో పెట్టుకుని అధికారులు అప్రమత్తంగా ఉండి కాలనీవాసులను అప్రమత్తం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలను చేపట్టవలసిందిగా అధికారులను ఆదేశించినారు. జి ఆర్ కాలనీతో పాటు కామారెడ్డి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నింటిలో అధికారులు పర్యటిస్తూ అధిక వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్‌లో చేరిన గుణమోని సైదులు

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..గుర్రంపోడు మండలం చింతగూడెం గ్రామపంచాయతీ వాసి గుణమోని సైదులు ఆదివారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా



కప్పుకున్నారు. ఈ సందర్భంగా గుణమోని సైదులు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను నమ్మించి చివరికి వారి సమస్యలను పట్టించుకోలేదాన్నారు. ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా గతంలో కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాలను మార్చాయి. అందువల్లనే బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని తెలిపారు.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, "కేసీఆర్  ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామీణ కుటుంబానికి మేలు చేకూర్చాయి. ప్రజలతో నిబద్ధతగా పనిచేసే నాయకులే భవిష్యత్తులో ప్రజాదరణ పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీఎస్పీ మండల అధ్యక్షులుగా సుక్క శ్రీకాంత్

వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల బీఎస్పీ అధ్యక్షులుగా సుక్క శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన అన్నారు

## భారీ వర్షాలకు జిల్లా ప్రజలు జాగ్రత్త గా ఉండాలి.

## జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. కరుణాకర్. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు.  జిల్లాలో  భారీ వర్షాలు కురుస్తున్నందున ఈమధ్య జిల్లాలో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని  గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి  ముంపునకు గురయ్యే ప్రాంతాలు,  అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను  గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి  జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని, అదేవిధంగా  గ్రామాలు, మండలాలు మరియు మున్సిపాలిటీల వారిగా  ఎప్పటికప్పుడు  పరిస్థితులను జిల్లా స్థాయిలో తెలియజేయాలని  జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.  ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని, చేపలు పట్టుటకు, పశువులు, గొర్రెలను నీటి వనరుల వద్దకు వెళ్ళరాదని ప్రభుత్వ అధికారుల సూచనలను పాటిస్తూ  ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా  కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన  టోల్ ఫ్రీ నెంబర్ 08468- 220069కు సమాచారం అందించి  జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు

## జడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాలు కూడా గిరిజనులకి కేటాయించాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘంజిల్లా జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ 5 వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతర  రిజర్వేషన్ అమలు చేయొద్దని,5వ షెడ్యూల్ ప్రాంతంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు కూడా గిరిజనులకి రిజర్వేషన్ కేటాయించాలని,ఏజెన్సీ బయట ఉన్న ప్రాంతంలో మిగిలిన క్యాటగిరీలకు కేటాయించుకోవాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘంజిల్లా కార్యదర్శి  ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రకటించిన గిరిజనేతర రిజర్వేషన్ లో 5 వ షెడ్యూల్ ప్రాంతం లో మినహాయించాలని,షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు అవకాశం ఇచ్చే  రోటేషన్ పద్ధతిని ఆపాలని ఆయన అన్నారు.మిగిలిన జిల్లాల కంటే  అధిక గిరిజన జనాభా కలిగిన జిల్లాలో  జిల్లా పరిషత్ స్థానాలకు ఎస్టి రిజర్వేషన్ ఉండేలా చూడాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆలోచించాలని డిమాండ్ చేస్తున్నాం.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ, చట్టాల పరిరక్షణ చేయాలనీ కోరుతున్నాం.ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జిల్లా పరిషత్ రిజర్వేషన్ లో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది గుర్తు చేశారు. ఆదివాసీలు అధికంగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం,ఆదిలాబాద్,కుంరం భీం, మహబూబాబాద్ జిల్లాలో జనరల్ స్థానాలుగా ప్రకటించడం,పూర్తి స్థాయిలో ఏజెన్సీ.ఆదివాసీలు ఉన్న మండలాలలో జడ్పిటిసి ఎంపిటిసి




స్థానాలను జనరల్ మరియు ఇతర వారికి రిజర్వ్ చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించడం వల్ల  భారత రాజ్యాంగం 5 వ షెడ్యూల్ హక్కులకు భిన్నంగా,పిసా చట్టాలను నిరుగార్చేలా ఇవి ఉన్నాయి ఆయన సూటిగా ప్రశ్నించారు.కావున 5 వ షెడ్యూల్ ప్రాంతం జిల్లాల్లో జడ్పి చైర్మన్, అలాగే జడ్పీటీసీ స్థానాలను ఎస్టి రిజర్వేషన్ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని  ఉత్తర్వులు సరి చేయాలనీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం.5 వ షెడ్యూల్ హక్కులను హరించేలా ప్రభుత్వ విధానము అక్కడ నివసిస్తున్న స్థానిక ఆదివాసీ ప్రజల అవకాశాలను దూరం చేసేలా ఉన్న ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్నవారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులుమడివి రమేష్,సోయం జోగారావు,పాయం నరసింహారావు, కుంజా శ్రీను,సతీష్,సోడెం ప్రసాద్, హనుమంతరావు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం06అక్టోబర్2025

## దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ సంతకాల సేకరణ ఆరంభం



చారకొండ మండలంలో జోరుగా కార్యక్రమం %– % రాచమల్ల సిద్దేశ్వర్, వంశీకృష్ణ పిలుపు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– ఓటు చోరీపై ఎఐసిసి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా సంతకాల సేకరణ ఉద్యమం అదివారం నుంచి ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉద్యమం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు కొనసాగనుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఓటు విలువైనదని, ఎన్నికల ప్రక్రియను భ్రష్టుపట్టించే బీజేపీ ప్రభుత్వ తీరుపై దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ ఉద్యమానికి రూపకల్పన చేస్తూ శనివారం సాయంత్రం 5 గంటలకు జరిగిన జూమ్ సమావేశంలో ఎఐసిసి ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర నాయకులకు పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ఉద్యమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ (ఆర్‌జిపిఆర్‌ఎస్) నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వి. చత్రు నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం చారకొండ మండలంలో సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ రాచమల్ల సిద్దేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమానికి నాంది పలికారు. తిమ్మాయిపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ (ఆర్‌జిపిఆర్‌ఎస్) నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు వి. చత్రు నాయక్,రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర చైర్మన్ సిద్దేశ్వర్ మాట్లాడుతూ "దేశంలో ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచి, స్వతంత్రంగా పనిచేసే ఎలక్షన్ కమిషన్‌ను నిర్వీర్యం చేయడానికి బీజేపీ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలు చేపట్టింది. పలు రాష్ట్రాలలో ఓట్ల దొంగతనంతో అధికారంలోకి వచ్చి ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేశారు. దీనికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చైతన్యం కలిగిస్తోంది. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఓటు చోరీ ఎలా జరిగిందో ప్రజలకు వివరిస్తూ సంతకాల సేకరణ చేపడుతోంది" అని అన్నారు. అలాగే ప్రజాస్వామ్యాన్ని రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజలందరూ ఈ ఉద్యమానికి తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి సంతకాలు చేయడంతో ఉద్యమానికి ఉత్సాహం లభించింది. కాంగ్రెస్ నాయకులు అచ్చంపేట తాలూకా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సంతకాల సేకరణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, చారకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బలరాం గౌడ్, మాజీ జడ్పీటీసీ భీముడు నాయక్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్, మాజీ సింగిల్ విండో చైర్మన్ లక్మన్, ఆర్‌జిపిఆర్‌ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, పాండు, రేణయ్య, గ్రామ అధ్యక్షుడు శ్రీపతి రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్, డి. మల్లేష్, నాగార్జున్, కృష్ణరావు, పవన్, వెంకటేశ్, రమేష్, వినోద్, యాదగిరి, మనీదీప్, మహిళా సంఘం నాయకురాలు నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టి యు జెఎసి రాష్ట్ర కమిటీ సమావేశం



భువనగిరి ప్రజా గొంతుక రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల కు రావలసిన హక్కుల కోసం రాజకీయ పార్టీలపై ఎలా ఒత్తిడి చేయాలి అనే అంశంపై రాష్ట్ర కమిటీ సమావేశం నేడు సోమవారం ఉదయం పదిన్నర గంటలకు హైదరాబాద్ చిక్కడపల్లి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి అధ్యక్షతన జరుగుసమావేశం ఉన్నందున రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ముఖ్యలు హాజరు కావలసింది గా టియుజేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ ఒక ప్రకటనలో తెలిపారు

## మారథాన్ రన్నర్ చాలమలశెట్టి నాగభూషణంరావునీఅభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



ఉప్పల్ ప్రజా గొంతుక మల్లాపూర్ డివిజన్ కు చెందిన 74సంవత్సరాలు ఉన్న చాలమలశెట్టి నాగభూషణం అమెరికా బోస్టన్ లో ఏప్రిల్ 20బీ2026 జరుగునున్న 130వ అంతర్జాతీయబోస్టన్ మారతాన్ రేసు కు అర్హత సాధించడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి నాగభూషణంరావు నీఅభినందించడం జరిగినది. అనంతరం స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి నాగభూషణం సాల్వతో సత్కరించడం జరిగినది. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 74 ఏళ్ల వయసులో కూడా అర్హత సాధించడం ధ్వారా యువతకు స్పూర్తినిచ్చారని వయస్సు అనేది శరీరానికే కానీ మనసు కాదని మరొక్కసారి రుజువు చేయడం జరిగిందన్నారు. వారిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అంతర్జాతీయ వేదికల పైన భారత దేశం తరపున మరిన్ని మారథాన్ రేసు పోటీల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు నలుమూలల వ్యాప్తి చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ధర్మారెడ్డి, అల్లాడి కృష్ణ యాదవ్, యాకుబ్ రెడ్డి, ఉస్మాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలందరూ కూడా ముందు జాగ్రత్త తో ఇన్సూరెన్స్ చేయించుకోండి.చందూలాల్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ ఎస్బిఐ బ్యాంక్ నందు విద్యానగర్ కాలనీ కి చెందిన దేశభోయిన శ్రీనివాస్ స్కూల్ బస్ క్లీనర్ గా పనిచేస్తున్నారు మూడు నెలల క్రిందట విద్యానగర్ కాలనీ ఎస్బిఐ బ్యాంక్ లో ఎస్బిఐ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ 500రూపాయలు చేశారు (ఒక సంవత్సరం ఇన్సూరెన్స్ 500 కట్టాలి) అనుకోకుండా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో చనిపోవడం జరిగింది ఈ యొక్క ఇన్సూరెన్స్ కి శ్రీనివాస్ భార్య రాజకుమారి నామిని గా ఉంది,రాజకుమారి బ్యాంక్ మేనేజర్ నీ సంప్రదించగా ఇన్సూరెన్స్ కవరేజ్ ఏజియం సత్యనారాయణ చేతుల మీదిగా పది లక్షల చెక్ రాజకుమారి కి అందించారు ఈ కార్యక్రమములో ఏ.జి.యం సత్యనారాయణ బ్యాంక్ మేనేజర్ చందులాల్ మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంక్ నందు అత్యుత్తమ ఇన్సూరెన్స్ కవరేజులు అందిస్తుంది ప్రజలు ఆదరించండి ఏ టైమ్ లో ఏమి జరుగుతుంది తెలియదు ముందు జాగ్రత్త తో చేయించుకుంటే మీ కుటుంబానికి ఉపయోగపడతాయని బ్యాంక్ నందు ఇన్సూరెన్స్, పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమములో ఫీల్డ్ ఆఫీసర్ తిరుమలేశ్,క్యాష్ ఆఫీసర్ ఇందిరా,అసోసియేట్ కోటేశ్వరి,మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

– మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య.చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీలను, సర్పంచు వార్డు సభ్యులను, ఐకమత్యంతో పార్టీ సభ్యులు గెలిపించాలని ప్రజల్లోకి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పథకాలు ఎన్నో వేళ్ళాయని అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు అందరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు బ్లాక్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,ఎన్నికల ఇన్చార్జిలు చామకూర రాజయ్య ,ఊదరి నరసింహ, పాక చిరంజీవి,నల్ల నరేందర్ రెడ్డి,సత్తయ్య,వర్కాల రాము, గ్రామశాఖ అధ్యక్షులు బక్క కిషన్, ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు,వార్డు సభ్యులు చెక్క యాదయ్య గడ్డం సత్తయ్య మాజీ సర్పంచ్ తీగల పెంటయ్య ,బక్క శ్రీనాథ్,మాజీ ఉప సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య,మాజీ మార్కెట్ డైరెక్టర్ బక్కనరసింహ పార్టీ సీనియర్ నాయకులు వీర్రాజు భాస్కరాచారి డొప్ప అంజయ్య,మల్లయ్య,సామి, ఉదర రమేష్, బత్తుల జంగయ్య, తీగుళ్ల ఇస్తారి, నరేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబు మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## సంఘటిత భారత నిర్మాణమే ఆర్.ఎస్.ఎస్ లక్ష్యంచిను కనియువరాజు

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) వ్యక్తి నిర్మాణం ద్వారాన్ సంఘటిత భారత్ నిర్మాణమే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ లక్ష్యమని ఆర్ ఎస్ ఎస్ పర్యావరణ సంరక్షణ తెలంగాణ ప్రాంత యువశక్తి కార్యవిభాగం సహ ప్రముఖ్ చినుకని యువరాజు అన్నారు.సంఘ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా లక్కారం గ్రామంలో జరిగిన విజయదశమి ఉత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 1925 లో విజయదశమి పర్వదినం రోజున కేవలం ఐదుగురు బాలలతో పరమ పూజ్య డాక్టర్ జీ స్థాపించిన రా.స్వ.సం. ఇంతింతై వటుడింతై అన్న చందంగా ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా వేలాది శాఖలతో, లక్షలాది మంది స్వయంసేవకులతో కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అన్నారు. సంఘానికి ఊపిరి అయిన శాఖా పద్ధతి ద్వారా దేశం కోసం పని చేసే ఎంతోమంది కార్యకర్తలు నిర్మాణమై దేశ సేవలో ముందున్నారని అన్నారు. ఎక్కడ ఆపద వస్తే అక్కడ సేవలు అందించడానికి స్వయంసేవకులు ముందుంటారని అన్నారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచ పరివర్తన్" పై ప్రత్యేక శ్రద్ధతో సంఘం కార్యక్రమాల రూపకల్పన చేసిందని చెబుతూ సమాజంలో ఎలాంటి అంతరాలు లేని సామాజిక సమరసత సాధన, కుటుంబ వ్యవస్థను శక్తివంతం చేయడం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం, స్వదేశీ భావనను పెంపొందించడం, పౌర విధులను సక్రమంగా పాటించడం–ఈ ఐదు విషయాల పట్ల సమాజంలో జాగృతి కల్పించడం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో కానుగు శేఖర్, బొమ్మకంటి శ్రవణ్,నక్కరగోని వెంకటేష్, గోపనబోయిన సతీష్,రమకాంత్ స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/5 ,ఏజెన్సీ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందించి వారికి బాసటగా నిలవడమే లయన్స్ క్లబ్ స్టార్స్ ముఖ్య ఉద్దేశమని అశ్వాపురం లయన్స్ క్లబ్ స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని కాలువ బజార్ ఎస్సీ కాలనీ లలో సుమారు 50 మందికి పైగా డయాబెటిక్ మరియు బిపి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్లు కావేరి, సక్కుబాయి, లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నలగట్ల సత్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లో ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/5స్థలం : మణుగూరు హెడ్ క్వార్టర్ గుట్ట మల్లారం ఫంక్షన్ హాల్ వద్దరానున్న స్థానిక ఎన్నికలు జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎస్ ఎ పి ఆర్ ఏ ఎన్ సిహెచ్ మరియు డబ్ల్యూ ఏ ఆర్ డి ఎం ఈ ఎం డి ఈ ఆర్ ఎన్నికల దృష్ట్యా, పినపాక నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు, కార్యకర్తలు , మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలుకాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు ,కార్యకర్తలు యువజన ,నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, అభిమానులు ప్రాదేశిక నియోజకవర్గం వారీగా మరియు మండలాల వారీగా పూర్తి వివరాలతో జత చేసిన ఫార్మాట్‌లో.. దరఖాస్తులు చేసుకోవడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.కాబట్టి, ఆశావహులందరూ తప్పక ఈ సమావేశానికి హాజరై, తమ పూర్తి వివరాలతో దరఖాస్తులు సమర్పించగలరు.. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గౌరవ పొదెం వీరయ్య మరియు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన దరఖాస్తులు స్వీకరిస్తారని తెలియజేస్తున్నాము.ఓరుగంటి భిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు



## కాంగ్రెస్ నేతలు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిక

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:ధర్మసాగర్ మండలం, నారాయణగిరి గ్రామం:మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన గంటె బాల కుమారి, పుట్ట రవి కాంగ్రెస్ పార్టీని వీడి బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నూతనంగా చేరిన నేతలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## సయ్యద్ వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కరకగూడెం మండలం ప్రజా గొంతుకన్యూస్ అక్టోబర్/5కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కొడుకు అఫ్రోజ్ హుస్సేన్ వెడ్స్ అర్షియా వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు . ఈ యొక్క కార్యక్రమానికి టిపిసిసి మెంబర్ చందా సంతోష్ . రాందాస్ నాయక్ , తోలెం నాగేశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా కొర్స ఆనంద్

## సయ్యద్ వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయంవెంకటేశ్వర్లు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కరకగూడెం మండలం ప్రజా గొంతుకన్యూస్ అక్టోబర్/5కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కొడుకు అఫ్రోజ్ హుస్సేన్ వెడ్స్ అర్షియా వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు . ఈ యొక్క కార్యక్రమానికి టిపిసిసి మెంబర్ చందా సంతోష్ . రాందాస్ నాయక్ , తోలెం నాగేశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా కొర్స ఆనంద్

## కంచర్ల రాజశేఖర్ రెడ్డి ని యువకులు ఆదర్శంగా తీసుకోవాలి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని శ్రీ శ్రీ ఆందోలు మైసమ్మ గుడి వద్ద ఈమధ్య వెలువడిన గ్రూప్ 2 ఫలితాలలో మల్కాపురం గ్రామ వాసి అయిన కంచర్ల రాజశేఖర్ రెడ్డి (తండ్రి కంచర్ల సత్తిరెడ్డి) అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా నియమితులైనందున గ్రామంలో ఆదర్శంగా నిలిచి ఇలాగే గ్రామ యువకులు స్ఫూర్తిగా తీసుకొని అనేక ఉద్యోగాలు సాధించాలని కోరుకుంటూ ఆందోలు మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు మరియు దేవాలయ సిబ్బంది అందరూ కలిసి సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ మోహన్ బాబు,దేవస్థాన చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్ , చిట్టెంపల్లి జంగయ్య , అత్తాపురం అంజిరెడ్డి కంచర్ల ప్రవీణ్ రెడ్డి,సోమ రాఘవేందర్ రెడ్డి ,ఎలువర్తి రవీందర్ ,గుండ్ల అశోక్ ,ఎల్లంకి రమేష్ చారి , సంగం యాదమ్మ మల్లేష్ , పకీరు గణేష్ రెడ్డి ,చేపూరి మహేష్ ఈదుదుల పరమేష్ యాదవ్ పబ్బు కిరణ్ గౌడ్ మరియు గ్రామస్తులు ఈదూల మస్తాన్ యాదవ్ కంచర్ల అశ్విన్ రెడ్డి వల్లపు స్వామి యాదవ్ పన్నాల మహేందర్ రెడ్డి పాటి సురేందర్ రెడ్డి , పన్నాల శేషివర్ధన్ రెడ్డి మరియు దేవాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) దసరా పండుగ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ని వారి నీవాసం లో మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ క్యామ మల్లేష్



## వేములవాడ రాజన్నను దర్శించుకున్న కర్క నాగరాజు



కూకట్ పల్లి అక్టోబర్ 05 ( ప్రజా గొంతుక )కూకట్పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు కుటుంబ సభ్యులతో కలిసి సిరిసిల్ల జిల్లా లో కొలువైన వేములవాడ రాజన్నను కొండగట్టు ఆంజనేయస్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.ఆలయ ప్రతినిధులు వారికి ఘనస్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకన్న డాన్, కమల్ కిషోర్,కర్క ప్రేమ్ కుమార్, కర్క లోహిత్ రాజ్, కర్క కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తగ్గ తనయుడు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ఆంధ్రప్రభస్టాప్ రిపోర్టర్ బాలస్వామి అనేక సంవత్సరాలుగా వార్తా రంగంలో పని చేయుచూ అనేక కష్టాలను ఎదుర్కొని నిబద్ధతతో తన స్థితిని సంతరించుకున్న వ్యక్తిగా పరిచయమే ఉంది. ఈరోజు అతని కుమారుడు శశాంక్ పుట్టినరోజుబాలస్వామి తన పనిలో నిబద్ధత, నిజాయితీని మార్చకుండానే ఆర్థిక సామాజిక కష్టాలను అధిగమించి ముందుకు సాగారు. ఇది శశాంక్‌కి పెద్ద ప్రేరణగా నిలిచింది.శశాంక్ చిన్నప్పుడు తండ్రి వార్తా పరిశ్రమలో ఉండటం వల్ల వార్తా రంగం సమాజం రాజకీయాలు, సామాజిక విషయాలపై మౌలిక అవగాహనతో పెరిగాడు. తండ్రి అభ్యాస శక్తి కృషి చూసి చిన్న వయసు నుంచే చదువు మీద ప్రత్యేక శ్రద్ధ చూపాడు.శశాంక్ తన బర్త్‌డే సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు సహచరులు అతని ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.శశాంక్ లో ఉన్న ప్రతిభను నిలిపి మంచి చదువు పూర్తిచేసి ఒక ప్రతిష్ఠాత్మక స్థాయిలో నిలిచేలా చెయ్యాలని ప్రతి ఒక్కర%శీ% ఆశిద్దాం...



## నూతన అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక

గండీడ్ అక్టోబర్ 5 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వెన్నాచేడ్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.లిమైసగాళ్ల గోపాల్ (టీచర్) అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రధాన కార్యదర్శి గా దొడ్డే ప్రభాకర్,ఉపాధ్యక్షులుగా గొంద్యాల శ్రీనివాస్, గండీడ్ సాయి కుమార్,సహాయ కార్యదర్శి గా మచ్చ కృష్ణ, కోశాధికారిగా పెద్దాపురం కృష్ణ మరియు సోషల్ మీడియా ఇంచార్జి లుగా వడ్ల శ్రీనివాస్, దొడ్డే కేశవులు గార్లను అంబేద్కర్ కాలనీ పెద్దలు,యువకులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.



## రాష్ట్ర నాయకుడికి విజయదశమి శుభాకాంక్షలుపాశంనరసింహారావు

మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయికుమార్ కి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసిన.. పాశం నరసింహారావు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 5:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన పాశం నరసింహారావు మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ.. మాట్లాడుతూ.. మత్స్యకారుల సమస్యలపై పలు అంశాలపై రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడడం జరిగిందని తెలియజేశారు అదేవిధంగా నా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు చేపట్టే విధంగా ప్రయత్నిస్తున్నానని తెలియజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ కి శాలువాతో సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు..రాజు యాదవ్ పాల్గొనడం జరిగింది

## బాల్య మిత్రుడికి ఆర్థిక చేయూత

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు.కులకచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న బాల్య మిత్రుడు స్థానిక గ్రామానికి చెందిన బైరం ఉషయ్య అనారోగ్యానికి గురి అయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న పాఠశాలలో తనతో పాటు చదువుకున్న బాల్య మిత్రులు ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరమాశించి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.తన చిన్ననాటి మిత్రులందరిని చూసిన చెన్నయ్య ఆనందంతో పొంగిపోయాడు.తన ఆరోగ్యం పట్ల చూపించిన ప్రేమానురాగానికి ఎంతగానో సంతోషం వ్యక్తం చేశారు.నాపైన చూపిన ప్రేమ, ఆప్యాయతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు కృష్ణాజి,మహబూబ్ ఆలీ, భీమయ్య,మధు,చంద్రశేఖర్, నీలయ్య,ఆంజనేయులు,జలాల్, ఉస్మాన్ అలీ,కేశవులు,నర్సింలు, ఆంజనేయులు,కృష్ణారెడ్డి,రాజ వర్ధన్ రెడ్డి,నారాయణ,సీనయ్య, విజయ్,తుప్పలి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.





## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



వెంకటాపురం అక్టోబర్ (5) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, పాత్రపురం,గ్రామానికి చెందిన నరేష్ %ం/శీ% బాబు వయసు 30 సంవత్సరాలు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కరెంట్ షాక్ కి గురయ్యాడు. వివరాలలోకి వేళితే నీళ్లు తాగటానికి ఫ్రిడ్జ్ డోర్ ఓపెన్ చేయగా షార్ట్ సర్క్యూట్ అయ్యి వికాతగివిగా పడిపోయాడు. పడిపోయిన వ్యక్తిని చూసి ఇంట్లో ని వాళ్లు హుటాహుటిన వెంకటాపురం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు.డాక్టర్ గారు కరెంట్ షాక్ తగిలిన వ్యక్తిని పరీక్షించి మరణించాడని ధ్రువీకరించాడు. వివరాలు తెలుసుకున్న పోలీసులు హాస్పటల్ కి వచ్చి మృతుడి పరిశీలించి సంఘటన స్థలంలో ఏమి జరిగిందని వారి పెద్దలని చుట్టుపక్కల వారిని అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసుకున్నారు.

## ఫ్రీ బస్ అడిగింది ఎవరు?. చార్జీలు పెంచమన్నది ఎవరు?

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 05:) ఇచ్చిన ఆరు గారెంటీలలో ఫ్రీ బస్ పై రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆడవాళ్లకు ఫ్రీబస్ అని ఇప్పుడు చార్జీలు పెంచి మగవాళ్ళ జేబులు ఖాళీ చేయడం సరికాదని హెచ్చరిస్తున్నాం. ఫ్రీ బస్ అడిగింది ఎవరు ఇప్పుడు చార్జీలు పెంచమన్నది ఎవరు ప్రజలను మభ్యపెట్టి ఎక్కువ శాతం లో డబ్బులు వసూలు చేయడం సరికాదని మీకు చేతనైన హామీలు మాత్రమే ఇచ్చి ప్రజల్లోకి రావాలి మీరు ఇదే ధోరణిలో వెళితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తున్నాం ఇప్పటికైనా పెంచిన చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం





## ఎంజీఎం మార్చరీలో మృత దేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు గారు...

ప్రజా గొంతుక ఐనవోలు హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని వనమాలకనపర్తి గ్రామానికి చెందిన మట్టెడ సుమన్ నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించగా అలాగే గర్నబెల్లి గ్రామానికి చెందిన రాజారపు రాజు అనారోగ్యంతో మరణించగా నేడు ఎంజీఎం మార్చరీలో మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...ఎమ్మెల్యే గారి వెంట ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.....

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు | చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం 06 అక్టోబర్ 2025

# జాగృతి అధ్యక్షురాలికి... ధన్యవాదాలు తెలియజేసిన పాండురంగారెడ్డి

తెలంగాణ జాగృతి కవితమ్మ ఆధ్వర్యంలో.. ప్రజలలోకి తీసుకెళ్తా పాండురంగారెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి ధన్యవాదాలు తెలియజేసిన పాండురంగారెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 5:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. పాండురంగారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ని నగరంలోని జాగృతి ప్రదాన కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తనను రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించనందుకు పూల బోకేను అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. తనతో పాటు మహేశ్వరం నియోజకవర్గ జాగృతి ఇంచార్జీ నియమితులయిన అందుగుల సత్యనారాయణ,రంగారెడ్డి జిల్లా జాగృతి మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య, జాగృతి రాష్ట్ర కమిటీ సభ్యులు కోల శ్రీనివాస్, అర్చన సేనాపతి నాయకులు ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,రవి నాయక్ సుజాత అర్చన సేనాపతి తదితరులు కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం పాండురంగా రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షురాలు తనకు




అప్పగించిన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను, సంస్థ నియమాలకు లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, పేదల పక్షాన నిలబడి పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొనేలా కృషి వచేస్తాని తెలిపారుకప్పాటి పాండురంగా రెడ్డిఅధ్యక్షురాలు తనకు అప్పగించిన జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలను, సంస్థ నియమాలకు లోబడి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జాగృతి అభివృద్ధి కోసమే వినియోగించి ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతూ, పేదల పక్షాన నిలబడి పార్టీ, ప్రజల అభిమానాన్ని చూరగొనేలా కృషి వచేస్తాని తెలిపారు.కప్పాటి పాండురంగా రెడ్డిరంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్



# రాష్ట్రస్థాయి ఆర్ఎస్ఎస్ శతాబ్ది మహోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక వరంగల్ వరంగల్ నగరంలో ఘనంగా స్వయం సేవకుల పథసంచలనం.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఆర్ఎస్ఎస్ నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా వరంగల్ నగరంలో పదసంచలన్ స్వయం సేవకులు నిర్వహించారు. ఏవివి కళాశాల మైదానం మొదలుకొని బట్టల బజార్, రామన్నపేట, దుర్గేశ్వరాలయం వీధి, జేపీఎన్ రోడ్, ఎల్లమ్మ బజార్, మట్టెవాడ ప్రాంతాల మీదుగా సంఘ కాషాయధ్వజాన్ని, భరతమాత చిత్రపటం, సంఘస్థాపకులైన అద్య సర్ సంఘచాలక్ డాక్టర్ హెడ్గేవార్, ద్వితీయ సర్ సంఘచాలక్ గురూజీల చిత్రపటాలను పూలమాలలతో అలంకరించిన వాహనంతో ఘన వేషదారులైన సంఘ స్వయం సేవకుల కవాతు (శోభాయాత్ర) నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహానగర సంగచాలక్ డాక్టర్ బందెల మోహన్, సహకార్యవాహ వెలిసోజు వీరలింగం, నగర సంగచాలక్ వెలగా రామ్మోహన్, నగర కార్యవాహ శ్రీరామ్ శివాజీ 350 మంది స్వయం సేవకులు గణేష్ దారులై (సంఘ యూనిఫామ్ ధరించి) పాల్గొన్నారు. సంఘ అభిమానులు, మహిళలు వేదిక ఏర్పాటు చేసి పుష్పాలు జల్లుతూ, బాణసంచా కాల్చుతూ స్వయం సేవకుల కవాతుకు ఆహ్వానం పలికారు.

# ముదిరాజ్ ఐకమత్యానికి నిదర్శనం శంషాబాద్‌లో అట్టహాసంగా ఆత్మీయ సమ్మేళనం

బొబ్బిలి మనోజ్ ఆధ్వర్యంలో ధూంధాం సంబరాలు“రాజకీయ రంగంలోకి రావాలి ముదిరాజ్ యువత” %-% డాక్టర్ బండ ప్రకాష్ పిలుపువనభోజనాలు, బతుకమ్మ సంబరాలతో మహిళా మండలి ప్రాంగణం ఉత్సవ వాతావరణం శంషాబాద్, అక్టోబర్ 5 (ప్రజా గొంతుక): శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మహిళా మండలి ప్రాంగణం ఆదివారం రోజు ముదిరాజ్ బంధుమిత్రుల సందడితో మార్మోగింది. ముదిరాజ్ సమాజం ఐకమత్యం, సాంస్కృతిక చైతన్యం, సామాజిక బంధుత్వానికి ప్రతీకగా “ఆత్మీయ సమ్మేళనం %-% ధూంధాం కార్యక్రమం” అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వేడుకను శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు, ధూంధాం దప్పు చెప్పులు, సంగం పిల్లల సంస్కృతి ప్రదర్శనలు, బతుకమ్మ సంబరాలు ప్రేక్షకులను అలరించాయి. వందలాది మంది ముదిరాజ్ మహిళలు, యువత, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని వేడుకను మరింత రంగులద్దారు.ఈ సందర్భంగా ప్రధాన అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ “ముదిరాజ్ యువత సామాజిక



సేవతో పాటు రాజకీయ రంగంలో చురుకుగా పాల్గొనాలి. ఐకమత్యం మన సమాజానికి బలాన్ని ఇస్తుంది. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమాజ అభివృద్ధికి ఐక్యతే శక్తి” అని పిలుపునిచ్చారు.తదనంతరం సంఘ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ “ముదిరాజ్ సమాజం ఏకమై ఉంటే అపారమైన శక్తి ఏర్పడుతుంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సమాజ అభ్యర్థులు నిలబడేలా సంఘం సంపూర్ణ సహకారం అందిస్తుంది. రాజకీయంగా మన సత్తా చాటుదాం” అని తెలిపారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళా ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రధాన అతిథులు, కమిటీ సభ్యులు, కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన వారికి సన్మానాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వనభోజనాలు అందరినీ ఆకట్టుకున్నాయి.సాంస్కృతిక ప్రదర్శనలు, ముదిరాజ్ బంధుత్వ భావన, సామాజిక ఐకమత్యం కలిసిన ఈ వేడుక ఘన విజయాన్ని సాధించింది. పాల్గొన్న వారంతా ఆనందంతో మునిగిపోయారు.ప్రధాన అతిథులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్,బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ శంషాబాద్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘ అధ్యక్షుడుపాల్గొన్నవారు ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళా మండలి సభ్యులు, యువత, పెద్దలు వందలాదిగా హాజరయ్యారు.



# మృతుల కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు గారు....

ప్రజా గొంతుక వర్ధన్నపేట గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చిలువేరు అశోక్ అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...అనంతరం ఇటీవల అనారోగ్యాలతో మరణించిన గణిపాక కుమార్, కొముర్రా నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం అందజేసి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయించి ఇల్లు కట్టుకునేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..అలాగే గ్రామం లోని ఎస్సీ కాలనీకి వెళ్లే దారికి ఇరువైపులా డ్రైనేజీ కోసం నాయకులు ప్రజానీకం ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లైన్ లో మాట్లాడి డ్రైనేజ్ అంచనా వేసి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు త్వరలోనే డ్రైనేజీ నిర్మాణం కోసం నిధుల మంజూరు చేయించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు..ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్దె పెద్దన్న, జన్ను అరుణకర్, బిజిలి సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు యాదవ్, నవీన్, అఖిల్, అనిల్, తో పాటు తదితరులు పాల్గొన్నారు....

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఖండ పథసంచలనం

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ ప్రతినిధి రమాపతి రావు దేశభక్తి %-% హిందూ ఐక్యతే దేశ రక్షణకు పునాది రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రాయికల్ ఖండ ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖండ కేంద్రంలో స్వయం సేవకులు ఘనంగా పథసంచలనం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ కొంగరి సాయికృష్ణ ప్రధాన అతిథిగా హాజరై ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ, “ఈ దేశంలో పుట్టడం అదృష్టం అయితే, హిందువుగా పుట్టడం మహా అదృష్టం” అని పేర్కొన్నారు. హిందువులందరూ పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండి సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో ఆర్.ఎస్.ఎస్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సర్వాంగీణ వికాసం కోసం కృషి చేస్తోందని అన్నారు.సంఘం శతాబ్దిని పురస్కరించుకుని ఏడు రకాల కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. దసరా ఉత్సవాలతో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, రెండవ దశలో జనజాగరణ కార్యక్రమాలు, జనవరిలో హిందూ సమ్మేళనాలు, ఫిబ్రవరిలో సద్భావన సదస్సులు, యువ సమ్మేళనాలు, మేధావుల సదస్సులు, చివరగా ప్రతి గ్రామంలో శాఖ ప్రారంభించే కార్యాచరణ కొనసాగుతుందని వివరించారు.దేశ సమాజ పరివర్తన వ్యక్తి పరివర్తన ద్వారానే సాధ్యమని, స్వదేశీ, పర్యావరణ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం, సామాజిక సామరసత, పౌర విధుల ఆచరణ అనే “పంచ పరివర్తన” భావన సమాజ మార్పుకు పునాది రాళ్లు అవుతాయని చెప్పారు.అసుర శక్తులపై దైవ శక్తి విజయం సాధించిన సందర్భమే విజయదశమి అని, అదే ధర్మ రక్షణ కోసం 1925లో డాక్టర్ హెడ్గేవార్ ఆర్.ఎస్.ఎస్ స్థాపించి దేశంలో ధర్మ ప్రతిష్ఠాపనకు నాంది పలికారని ఆయన స్మరించారు. స్వయం సేవకులు చిన్నతనం నుంచే పిల్లల్లో సాంప్రదాయ, సాంస్కృతిక విలువలను నాటే బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, జిల్లా సహశారీరక్ ప్రముఖ్ నూతికట్ల సత్యం, ఖండ బాధ్యులు దొంగ జితేందర్ రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, తోపారపు రవీందర్, ఎద్దండి ముత్యం రాజు, తురగా రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, గాజెంగి అశోక్, గన్నవరం గంగాధర్, పందిరి లక్ష్మీనర్సయ్య, అంబల్ల శివ, చెంగళి మహేష్, ఆకుల మహేష్, వట్టిమల్ల శ్రీనివాస్,మూడపల్లి రమేష్, గూడూరి రాజేందర్, నేతుల తిరుపతి, ఎనుగంటి రాజు, కుర్మ చిన్న మల్లారెడ్డి, వాసం జలంధర్, సద్ది మహిపాల్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్, చిలుకమ్రి మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. రాయికల్ నగరంతో పాటు పరిసర గ్రామాల నుండి గణవేషధారి సుమారు 430 మంది స్వయం సేవకులు ఈ పథసంచలనంలో పాల్గొన్నారు.









# గెలుపే లక్ష్యంగా దరఖాస్తులు సమర్పించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వివిధ స్థానాల్లో పోటీ కోసం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కమిటీకి గెలుపే లక్ష్యంగా దరఖాస్తులు సమర్పించారు.వారు ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి అభివృద్ధికి పట్టం కడతామని,గెలుపే లక్ష్యంగా పోటీ చేసి కార్యకర్తల మద్దతు,ప్రజల దీవెనలతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.పెంబర్తి గ్రామ ఎంపీటీసీ స్థానానికి దరఖాస్తులు సమర్పించిన వారిలో జిల్లా నాయకులు గోదల వంశీధర్ రెడ్డి వారి సతీమణి రమాదేవి,అలాగే రేపాల కోటేశ్వర రావు సతీమణి భార్గవి,తెలంగాణ ఉద్యమ కారుడుసంకటి యాదగిరి జనగామ జడ్పీటీసీ స్థానానికి పోటీకి అవకాశం ఇవ్వాలని జిల్లా కమిటీకి దరఖాస్తులు సమర్పించారు.కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బంద్రు సిద్దులు,జిల్లా ప్రధాన కార్యదర్శి గొలుసుల దుర్గేష్,అంబాల పెద్ద సంపత్,చిన్న సంపత్,బండ ప్రభాకర్,ఆత్మకూరి స్వామి,సంకటి రామ్ చంద్రం, బస్వరాజు మల్లేష్,దొమ్మాట నరేష్,డి.రామ్,కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# గ్యాస్ సిలిండర్లు పట్టుకున్న ఎస్ఓటీ పోలీసులు

వలిగొండ 5.ప్రజా గొంతుక నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లను నిల్వచేసి రిఫిలింగ్ చేస్తున్నారన్న పక్క సమాచారంతో వలిగొండ మండల కేంద్రంలోని లింగరాజు పల్లి రోడ్డు లో ఉన్న బెలిదే కుష కుమార్ వాసవి టెంట్ హౌస్ లో ఎస్ఓటి పోలీసులు తనిఖీ నిర్వహించి గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం-2001-2002 బ్యాచ్...

మల్దకల్ మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో... -జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 5 (ప్రజా గొంతుక). జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనానికి నేడు ఆహ్వానించిన గురువులను వెంకట రాములు సార్( సైన్స్),వెంకటేశ్వర సారు (గణితం), కళావతి మేడం (హిందీ), వరలక్ష్మి మేడం( తెలుగు), వీరన్న సారు( సోషల్), బి.పి మెర్సీ ఫ్రెంచ్ మేడం ( పి టి ), మక్బుల్ అహ్మద్ సారు ( సోషల్), మండల్ విద్యాధికారి జి. సురేష్ సారు, గురువు గార్లకు స్వాగతం పలికి మొదట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ దర్శించుకుని నేరుగా పాఠశాలకు రావడం జరిగింది. గురువుగార్లకు ఘనంగా పూలు వెదజల్లుతూ.. స్వాగతం పలుకుతూ.. స్టేజ్ మినికి ప్రతి ఒక్కరిని ఆహ్వానించి... పూల బోకేనా అందించి శాలువతో సన్మానించి. ఘనంగా స్వాగతం పలికారు. పూర్వ విద్యార్థిని విద్యార్థులు వారి అభిప్రాయాలు వ్యక్తపరిచారు. అనంతరం భోజన కార్యక్రమాలు జరిగాయి. మరియు పూర్వం విద్యార్థులు సంస్కృతి సంప్రదాయాలతో బతుకమ్మ ఆటపాటలకు చిందులు వేస్తూ.. ఘనంగా నిర్వహించారు.




# వర్ధన్నపేట లో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల భారీ ర్యాలీ

ప్రజా గొంతుక వర్ధన్నపేటహిందూ ధర్మ పరిరక్షణే లక్ష్యం: వర్ధన్నపేటలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ ర్యాలీభారీ సంఖ్యలో పాల్గొన్న స్వయం సేవకులు, ప్రజల అపూర్వ స్పందనవర్ధన్నపేట:రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున భారీ శతాబ్ది ఉత్సవ ర్యాలీని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది స్వయం సేవకులు క్రమశిక్షణతో పాల్గొనగా, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అపూర్వ స్పందన తెలిపారు. స్వయం సేవకులు నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. స్వయం సేవకులు లిసంపూర్ణ గణవేషం (యూనిఫాం)లిలో ఉండి, వారి ప్రత్యేకమైన క్రమశిక్షణ, నిబద్ధతను ప్రదర్శించారు. భారతీయ సంస్కృతి, విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని, ఈ శతాబ్ది ఉత్సవాలు యువతకు స్ఫూర్తినిస్తాయని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.





## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని

# మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ కమిటీ..

మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి నీ అభినందించిన మంత్రి పొంగులేటి.. ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఆత్కూరు గ్రామంలో డాక్టర్ కోటా రాంబాబు ముఖ్య అనుచరుడు సురేష్ వివాహ వేడుకకు హాజరైన సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబిరెడ్డి,మిరియాల శ్రీనివాస్ రావు, కోశాధికారి పల్లపోతు ప్రసాద్ ను అభినందించారు. ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి దుబాసి రాజేష్ గణేష్ ప్రచార కార్యదర్శి కె. శ్యామ్ కార్యవర్గ సభ్యులు నరేష్ ఇరుగు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు



# కాకా ఆశయాల కోసం ప్రతి ఒకరు కృషి చేయాలి

కోరుట్లలో ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కాకా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పలువురు వక్తలు కోరారు. ఆదివారం గడ్డం వెంకటస్వామి (కాకా) 96వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన జయంతి వేడుకలను సీనియర్ జర్నలిస్ట్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకుడు బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుండి కార్మికునిగా పనిచేసే దేశస్థాయిలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న మహా నాయకుడు వెంకటస్వామి అన్నారు. హైదరాబాదులో గూడు లేని వారికి గూడును కల్పించేందుకు ప్రభుత్వ స్థలాలలో గుడిసెలను వేయించి గుడిసెల వెంకటస్వామిగా పేరుగాంచారని తెలిపారు. రాజకీయాల్లో అనేక పదవులను చేపట్టి, దేశ రాజకీయాలలోని కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు ప్రతి కాంగ్రెస్ జాతీయ పాలకవర్గాలలో పదవులను చేపట్టి అనేక సూచనలు సలహాలు చేస్తూ పార్టీని ముందుకు నడిపించారని తెలిపారు. ఆయన చేసిన సేవలను ఎప్పటికీ ప్రజలు మర్చిపోరన్నారు. ఆయన చూపిన మార్గంలోనే ప్రస్తుత రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణలు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య ,మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళీధర్, ఇంద్రాల హరీష్, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, సామల వేణుగోపాల్, గోరువంతుల సత్తయ్య, దేవయ్య, ఉయ్యాల శేఖర్, మైస నవీన్, ఉయ్యాల విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి సేవాసమితి ద్వారా సామాజిక సేవలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లాలో మొట్టమొదటి సారిగా శ్రీ వాసవి సేవాసమితి ద్వారా సామాజిక సేవలు నిర్వహిస్తున్నట్లు శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాయి నగర్ లో గల శ్రీ వాసవి ఎన్ క్లేవ్ లో గల శ్రీ వాసవి సేవాసమితి జిల్లా కార్యాలయము లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల క్రితం వనపర్తిలో పూరి సురేష్ ఏర్పాటు చేసిన శ్రీ వాసవి సేవాసమితి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించిన కరోనా సమయం లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు సుమారు 50 వేల మందికి ఆనందయ్య మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొట్టమొదటి సారిగా సూర్యాపేట జిల్లా లో శ్రీ వాసవి సేవాసమితి ద్వారా పేద ఆర్యవైశ్యుల తో పాటు అన్ని వర్గాల ప్రజలకు సేవ లు అందించ నున్నట్లు తెలిపారు.నేటి యువత స్వచ్ఛంద సంస్థ లో సభ్యులు గా చేరి సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు సోమా ప్రవీణ్,శ్రీరంగం రమేష్,తోట అరుణ్ కుమార్, అనంతుల రాజేశ్వర్, దేవరశెట్టి నాగరాజు,కొండా అనిల్ కుమార్,చందా రాజశేఖర్, కుంచపర్తి రాజశేఖర్, తాటిశెట్టి హనుమంతు, కలకోటి నరసయ్య తదితరులు ఉన్నారు.




# ఘనంగా సాహితి స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సాహితి హైస్కూల్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలోని ఆదివారం శ్రీ గ్రాండ్ హోటల్ లో ఘనంగా నిర్వహించారు.1995-96లో చదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు 30ఏళ్ల తర్వాత కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ మేరకు తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జెల్లా ప్రసాద్, అప్పటి ఉపాధ్యాయలు శ్రీనివాస్, నాగార్జున, శ్రీనివాస్ విజయలక్ష్మి,శ్రీనివాస్, ఎలిజబెత్, సంగీత , వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల ఎంపీటీసీ టికెట్ పై బిఆర్ఎస్

# యువ నాయకుడు చింతల జైపాల్



తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి (ఎం సుధాకర్) తరిగొప్పులమండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు చింతల జైపాల్ బిఆర్ఎస్ పార్టీ తరఫున ఎంపీటీసీ టికెట్పై బలమైన ఆశలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో చురుకైన కార్యకర్తగా, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తరిగొప్పుల ఎంపీటీసీ%-%1 స్థానానికి బిఆర్ఎస్ పార్టీ నుండి మొత్తం ఏడుగురు అభ్యర్థులు తమ అప్లికేషన్లు సమర్పించారు. వీరిలో పడ్డం సారయ్య, యాటెల్లి ఉప్పలయ్య, చింతల జైపాల్, సిరిగిరి కుమార్, దామెరా ప్రభుదాసు, భాస్కర్, సృజన్ కుమార్ ఉన్నారు. వీరిలో చింతల జైపాల్ యువ నాయకుడిగా, ప్రజల్లో చురుకైన కార్యకర్తగా గుర్తింపు పొందుతున్నారు. యువతతో మమేకమై గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న జైపాల్, పార్టీ కార్యకలాపాల్లో నిరంతరం శ్రద్ధ చూపుతున్నారు. ప్రజలతో సన్నిహితంగా మెలుగుతూ, అవసర సమయాల్లో సహాయం అందించడంలో ముందుంటారు. పార్టీ సీనియర్ నాయకుల సపోర్ట్‌తో పాటు, మిత్ర పార్టీ నేతలతో మంచి పరిచయాలు కలిగి ఉన్న జైపాల్, తరిగొప్పుల ఎంపీటీసీ స్థానానికి బలమైన పోటీదారుడిగా కనిపిస్తున్నారు. గ్రామస్థుల దృష్టి ఇప్పుడు చింతల జైపాల్ వైపు ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన యువ నాయకుడిగా, అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న జైపాల్ మాట్లాడుతూ %-% రాజకీయాల్లో యువత ముందుకు రావాలి. సమాజ మార్పు కోసం, గ్రామాభివృద్ధి కోసం కొత్త ఆలోచనలు, నూతన ఉత్సాహం తీసుకురావడం యువత చేతిలోనే సాధ్యం అని తెలిపారు.




# గుర్తుకొస్తున్నాయి..

-గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు...-ఏరా.. ఎలా ఉన్నావ్.. ఏమ్మా ఏం చేస్తున్నావ్.. అంటూ..జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05( ప్రజా గొంతుక )నీవు సూపర్రా బాబు.. అప్పటికీ, ఇప్పటికీ నీలో మార్పేం లేదు. నీవూ ఏమాత్రం మారలేదురా.. అంటూ మల్దకల్ మండలం మల్దకల్మండలం లో పూర్వ విద్యార్థిని,విద్యార్థులు 5/9/2025 ఆదివారం రోజున ఏర్పాటు చేసుకున్న సమ్మేళనంలో చెప్పుకున్న కబుర్లివి పదో తరగతి వరకు ఒకేచోట చదువుకున్నారు. 24 ఏళ్ల తర్వాత మళ్లీ మల్దకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ చదువులమ్మ ఒడిలో వారంతా ఆదివారం కలుసు కున్నారు. ఆత్మీయ పలకరింపులు, అలింగనాల నడుమ మధుర స్మృతులను నెమరేసుకున్నారు. తరగతి గదుల్లో కూర్చుని జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఒక చోట చేరి కుశల ప్రశ్నలు వేసుకున్నారు.అలనాటి జ్ఞాపకాలనుగుర్తుచేసుకున్నారు.చిన్నపిల్లల్లా కేరింతలతో సందడి చేశారు. ఈ అపూర్వ ఘట్టానికి ఆదివారం మల్దకల్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలవేదికైంది.పూర్వవిద్యార్థిని,విద్యార్థులంతా చేరుకోవడంతో సందడిగా మారింది.24 ఏళ్ల తర్వాత..వీరంతా 2001బి02 బ్యాచ్లో ఇక్కడ పదో తరగతి వరకు చదివారు. కొందరు వీరిలో ఇంజనీర్లుగా, ఉపా ధ్యాయులుగా, పోలీస్ లుగా రాజకీయ నాయకులుగా మారి కొందరు వ్యాపారాల్లో ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. 24 ఏళ్ల -క్రితం ఇక్కడ చదువుకొని ప్రస్తుతం ఎక్కడెక్కెడో ఉంటూ ఇప్పుడు కలుసుకున్నారు. కొందరు ఈ కార్యక్రమానికి హాజరు కాని వారిని పూర్వ విద్యార్థులు మిత్రుల ద్వారా ఫోన్ నంబర్లు సేక రించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు ఘన%శీ%గా సన్మానించి భోజన కార్యక్రమం అనం తరం ఈ కార్యక్రమానికి ముగింపు పలికారు



# వట్టె జానయ్య యాదవ్ కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బీసీ ఉద్యమ నేత 78 కేసులు పెట్టిన అలుపెరుగక అహర్నిశలు బడుగు బలహీన వర్గాల కోసం శ్రమిస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్,యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ అధ్యక్షులు దేవేందర్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిసె శ్రీనివాస్ యాదవ్,మహిళ అధ్యక్షురాలు లక్ష్మి, టీఆర్పీ ప్రధాన కార్యదర్శి సంగెం సూర్యారావు,బైకాని శ్రీశైలం యాదవ్,సర్పంచ్ ల ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేశబోయిన మల్లయ్య యాదవ్, టీఆర్పీ నాయకులు కుంభం నాగరాజు, వల్లాల సైదులు యాదవ్, కుంభం వెంకన్న యాదవ్,యాదవ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బడుగుల నాగార్జున యాదవ్,జిల్లా అధ్యక్షుడు తగుళ్ల జనార్దన్,మామిడి ఉదయ్, ఏర్పుల రాజు, మహేష్, బంగారి అనిల్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం06అక్టోబర్2025

# ఆదివాసి మహిళపై అత్యాచారయత్నం

ఆలస్యంగా వెలుగులోకి  ప్రజా గొంతుక అక్టోబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి  ములకలపల్లి మండల పరిధిలో సీతారాంపురం గ్రామపంచాయతీలోని సోయంగంగులగూడెంలో ఈనెల మూడోవ తారీకు శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పాల్వంచకు చెందినఆదివాసి మహిళపై అర్ధరాత్రి ఒంటరిగా ఉన్న సమయం చూసి అత్యాచారానికి ప్రయత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అక్టోబర్ నాలుగోవ తారీఖు శనివారం బాధితురాలుతో పాటు ఆ గ్రామ మహిళలందరూ కలిసి స్థానిక ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే ములకలపల్లి మండలం  గూడెంలో గ్రామస్తులు నిద్రిస్తున్న సమయంలో పాల్వంచ కు చెందిన  ఉద్యోగి అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఒక మహిళ ఇంట్లో దూరి అత్యాచారం చేయబోయాడు.ఇంతలో ఆ మహిళ కేకలు వేయడంతో చుట్టు ప్రక్కల ఇండ్లలోని వారు కొంతమంది జనాలు రావడంతో విషయం తెలుసుకున్న నిందితుడు తన స్కూటీ ని అక్కడే వదిలేసి పారిపోయాడని బాధితురాలు మరియు చుట్టు ప్రక్కల వారు తెలిపారు.నిందితుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఆ గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.



# ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

ప్రజా గొంతుక అక్టోబర్ 5 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల నుండి ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన స్థానాలలో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు గండుగులపల్లి లో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ గారి అధ్యక్షతన ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న టిపిసిసి జనరల్ సెక్రటరీ ధర్మారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా అశ్వారావుపేట గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సమక్షంలో నాయకులు కార్యకర్తల నుండి పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులు స్వీకరించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘ ప్రతినిధులు సేవాదళ్ నాయకులు సోషల్ మీడియా సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 20 లీటర్ల నాటు సార ను పట్టుకున్న పోలీసులు




ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 5) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గంగిరేణి గూడెం గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బానోతు శోభన్ అనే వ్యక్తి గుడుంబా అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారం తెలిసిన వెంటనే గ్రామంలో వెళ్లి చూడగా వారి ఇంటి వద్ద అమ్ముతూ కనిపించడంతో వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని పంచినామా నిర్వహించి అతనిపై కేసు నమోదు చేశామని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామంలో నాటు సారా ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్మినచో కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

# టీ.జే.ఎం.యూ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గాజంగాలసత్యనారాయణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకర్ ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజేఎంయూ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఒకే స్టేట్ యూనియన్ లో సభ్యుడుగా, మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు యూనియన్ నియమ నిబంధనలతో పని చేసి ఇప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాఎంపికైనందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ యూనియన్ విధానాలు




తెలుసుకొని ప్రతీ ఒక్క జర్నలిస్టు సభ్యులకు సహాయ,సహకారాలు అందిస్తూ అందరూ ముందుకు సాగాలని తెలిపారు. అనంతరం నూతన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులకు తన తోటి యూనియన్ లో పనిచేసిన ప్రతీ ఒక్క సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇక మునుముందు యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కృషిలో రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ ఆదేశాల ప్రకారం తను నడుస్తానని తెలియజేశారు.రాష్ట్రంలో  జిల్లాలో కూడా తన వంతుగా యూనియన్ ఎదుగుదలకు  కృషి చేస్తాని అన్నారు. రాష్ట్రం మొత్తంలో ఏ పదవులో ఉన్న సభ్యులకైన జర్నలిజంలో ఎటువంటి సమస్య వచ్చినా కచ్చితంగా అండగా ఉంటానని తెలియజేశారు.

# కాంగ్రెస్ లో హెూరా హెూరి పోటీ.

## 13ఎంపిటిసిల స్థానానికి 40 మంది దరఖాస్తు

## జెడ్పిటిసి స్థానానికి 16 మంది దరఖాస్తు...





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీలో హెూరాహెూరి పోటీగా దరఖాస్తులు వచ్చాయి. నేనంటే నేను అంటూ పోటీపడి మండల ఇంచార్జ్ బండ కింద హరిబాబు, మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్ కు దరఖాస్తు పత్రాలను అందిస్తూ నాకే అవకాశం కల్పించాలి నేనే సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తను నాయకుని అని పోటీపడుతున్నారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ బండ కింది హరిబాబీ, ఎండి మసూద్ లు మాట్లాడుతూ ఈరోజు వరకు వచ్చిన దరఖాస్తు పత్రాలను జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి  దృష్టికి తీసుకువెళ్లి, వారికి సమాచారాన్ని తెలియజేయడం జరుగుతుందని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు .



# ఎంబీబీఎస్ ఫ్రీ సీట్ సాధించిన శ్రీలేఖకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు  ఎర్రుపాలెం పట్టణ కేంద్రంలో గుమ్మడి రాజుల పూర్ణచందర్ స్వప్న దంపతుల కుమార్తె శ్రీలేఖకు ఈరోజు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. వివరాల్లోకి వెళితే.. ఎర్రుపాలెం పట్టణ కేంద్రంలో వృత్తిరీత్య ఇస్త్రీ చేసుకుంటూ తన జీవనం సాగిస్తూన్నారు.. ఇటీవల వెలువడిన  ఎంబిబిఎస్ ఎంట్రన్స్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి టాప్ టు కాలేజ్ లో ఒకటైన ఉస్మానియా వైద్య కళాశాలలో సీటు సాధించిన సందర్భంగా విద్యార్థినిని  నవతరం బాధ్యులు మరియు గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ నాయకులుకోట లోకేష్ గద్దల శ్రీనివాసరావు సగ్గుర్తి ముత్యాలరావు, మోదుగ సుధాకర్ సెంటర్ లో వున్న వ్యాపారస్తులు పగడాల వెంకటరెడ్డి కొప్పు ప్రసాద్ నందనంపాటి మురళీ టైలర్ దస్తగిరి పీరా సాహెబ్,సైకిల్ షాప్ బాబు సూరంశెట్టి వెంకటనారాయణ రమణ మంగళ పూడి వెంకటేష్ కోట వెంకటేష్, కోట నాగేష్ కోట వసంత్ కుమార్ కోట గోపి కోట కిషోర్ తదితరులు పాల్గొని కాబోయే డాక్టర్ శ్రీ లేఖ ను సన్మానించారు. శ్రీ లేఖ ఎం బి బి ఎస్ కు అయ్యే ఖర్చు మేధా చారిటబుల్ ట్రస్ట్ వారు అందిస్తున్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 5) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో పత్తిపాక గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఆకుల రవి మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అలాగే గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శానం పరమేశ్వర్ తండ్రి శానం శంకరయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మరియు శాయంపేట మండల కేంద్రానికి చెందిన ధైనంపెల్లి మహేష్ మాందారి పేట గ్రామానికి చెందిన కేతపల్లి రమాదేవి గోనెల సమ్మయ్య లు మరణించగా వారి కుటుంబాలను పరామర్శించి వాళ్లకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులర్పించారు వారి వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ చేసే మోసం ఆ పార్టీ ఎమ్మెల్యేలు చేసే

# ఆర్భాటాల్లోనే కనిపిస్తుంది



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 5) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో,బీసీ కాలనీలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుంది అంటూ 22 నెలలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్కవ్యక్తికీ పడ్డ బాకీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ వచ్చే కాంగ్రెస్ నాయకుల నుండి వసూల్ చేయాలంటూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఇంటింటికి తిరిగి "కాంగ్రెస్ బాకీ కార్డు"ప్రజలకు ఇస్తూ,వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.100 రోజులో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా గ్యారెంటీలు అమలు చేయలేదు.రైతులకి ఇస్తామని చెప్పిన రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు పైగా రైతు రాజు చేస్తామని చెప్పి రైతులను రోడ్డు మీద నిలబెట్టారు.మహిళలకు ఇస్తామన్నా రూ. 2500 ఇవ్వలేదు, వృద్దులకు, వితంతువులకి, వికలాంగులకి పెన్షన్స్ పెంచనులేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ఆశ పెట్టిండు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల్లో చేసిన అప్పుల లెక్కలు కనిపిస్తున్నాయి కానీ రాష్ట్రంలో మాత్రం అభివృద్ధి సున్నా.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి పథకాల గురించి గమనిస్తున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ అడగాలని ఈ సందర్భంగా కోరారు.వారి వెంట శాయంపేట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.